BHARATH SAMACHAR DIGITAL

12, అక్టోబర్ 2026, సోమవారం

భారత్ సమాచార్

# వలిగొండ ఎస్సైకి జిల్లా ఎస్పీ ప్రశంసలు



భారత్ సమాచార్, యాదాద్రి భువనగిరి జిల్లా: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, వివిధ విభాగాల్లో సమర్థవంతంగా సేవలందించిన 120 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ IPS ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ జాబితాలో వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కూడా ఉండటంతో ఆయన సేవలకు గుర్తింపు లభించింది.

**విధుల్లో ప్రతిభకు గుర్తింపు**

నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, సైబర్ నేరాల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, విధులను సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బంది సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావం, వృత్తి నైపుణ్యం ప్రదర్శించిన 120 మందిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

ఈ సందర్భంగా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, నేరస్తులకు శిక్షలు పడేలా కేసుల దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించే పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించడం శాఖ బాధ్యత అని తెలిపారు. విధుల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.